# మామిడి పండు

కృష్ణదేవరాయల వారి తల్లి తన మరణ కాలములో మామిడి పండు తినాలని ఉంది అని కొడుకుతో చెప్పింది. ఆయన పండ్లు తెప్పించే లోపల ఆవిడ చచ్చిపోయింది. అయ్యో, మా తల్లి గారు కోరిక తీరకుండా చనిపోయారే, దీనికి ఏం చేయాలో అని పండితులని అడుగగా, వాళ్ళు తమ దుష్టబుద్ధి ఉపయోగించి , రాయలవారు బంగారు పండ్లు చేయించి బ్రాహ్మణులందరికీ ఇచ్చినచో మీ తల్లిగారి ఆత్మకి శాంతి అని రాయలవారితో చెప్పారు.

ఆ ప్రకారమే అందరికీ రాయల వారు బంగారు మామిడి పళ్ళు దానం ఇచ్చారు. ఆహా; రాయల వారి తల్లి పుణ్యమా అని మనకి బంగారు మామిడి పళ్ళు దొరికినాయి అని బ్రాహ్మణులంతా తెగ సంతోషంగా ఉండగా, ఇది తెలుసుకున్న తెనాలి రామకృష్ణుడు వీళ్ళకి ఎలాగయినా బుద్ధి చెప్పాలి అనుకున్నాడు.

ఒక రోజు తన తల్లి తద్దినము అని బ్రాహ్మణులందరినీ తన ఇంటికి పిలిచి గరిటె కాల్చి వాతలు పెట్టాడు.

ఈ విషయం రాయలవారికి తెలిసి రామకృష్ణున్ని పిలిపించి ఇది ఏమని అడిగారు. అప్పుడు మన వికటకవి "అయ్యా.. మా తల్లి గారు వాత రోగముతో బాధ పడి, ఆ బాధ నివారించుటకు వాతలే చికిత్స అని వాతలు పెట్టమన్నది. నేను ఆ వాతలు వేయక మునుపే ఆవిడ మరణించింది. ఆమె ఆత్మని తృప్తి చేయుటకే ఇలా చేసాను అని రామలింగడు చెప్పగా విని రాయల వారు సిగ్గుపడ్డారు "అయ్యో , వీళ్ళ దుష్టబుద్ధి ఆ మాత్రం నాకు తెలియక పోయిందే" అని.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## పిల్లలూ మరి ఈ కథలో నీతి ఏమిటి ?

### తాడి తన్నేవాడి తల తన్నేవాడు ఒకడు ఎప్పుడూ ఉంటాడు.ఒకరిని మోసం చేద్దాము అనుకుంటే మనకి బుద్ధి చెప్పేవాడు ఒకడు ఎప్పుడూ ఉంటాడు అని గుర్తు పెట్టుకోవాలి.

Keywords: Mamidi Pandu - Vatalu Katha, Neeti Kathalu, Pillala Neeti Kathalu, Baalala Neethi Kathalu, krishnadevaraya and tenali Ramakrishna kavi

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com